


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
జనవరి 28, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-





## దావోస్ పెట్టుబడులూ 6 గ్యారంటీల్లాగే.. ::: కేటీఆర్



## జమిలిపై చర్చ... చాలా కీలకం

::: ప్రధాని నరేంద్ర మోదీ

## కిడ్నీ రాకెట్ కేసులో సర్జన్ రాజశేఖర్ రిమాండ్



# ఆర్టీసీలో సమ్మె నోటీసు



**ఆర్టీసీ ఈడీకి ఇచ్చిన కొన్ని కార్మిక సంఘాల నేతలు**

**ఫిబ్రవరి 9వ తేదీలోగా డిమాండ్లు పరిష్కరించాలి**

**సమ్మెకు దూరంగా మరికొన్ని కార్మిక సంఘాలు**

హైదరాబాద్: దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల విషయంలో ఆర్టీసీ యాజమాన్యం, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపిస్తూ ఆర్టీసీలోని కొన్ని సంఘాలు, మరికొన్ని సంఘాల్లోని చీలిక వర్గాలు సోమవారం సాయంత్రం సమ్మె నోటీసు జారీ చేశాయి. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సెలవులో ఉండటంతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్‌ను కలిసి నోటీసు, డిమాండ్ల జాబితాను అందజేశాయి. ఆర్టీసీ యాజమాన్యం స్పందించని పక్షంలో ఫిబ్రవరి 9 నుంచి లేదా, ఆ తర్వాత ప్రకటించే తేదీ నుంచి సమ్మెకు దిగుతామని ప్రకటించాయి. ఎంప్లాయీస్ యూనియన్, టీఎంయూ థామస్‌రెడ్డి వర్గం, ఎన్ఎంయూ మౌలానా వర్గం, బీకేయూ, బీడబ్ల్యూయూ, కార్మిక పరిషత్‌లు సమ్మె నోటీసు జారీ చేశాయి.

### 21 డిమాండ్లతో..

పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ, బకాయిల చెల్లింపు, ఖాళీల భర్తీ జరగక ఉన్న సిబ్బందిపై అదనపు భారం, ఆర్టీసీలో అద్దె బస్సులు పెరిగి పోస్టుల సంఖ్య తగ్గిపోతుండటం, అద్దె ప్రాతిపదికన తీసుకునే ఎలక్ట్రిక్ బస్సుల నిర్వాహకులకు డిపోలు అప్పగించే యోచన, ఆర్టీసీ సొంతానికి వాడుకున్న సహకార పరపతి సంఘం, పీఎఫ్ ట్రస్టు నిధులను

## ఓవైపు గాంధీ పరివార్



# మరోవైపు గాడ్సే పరివార్: సీఎం రేవంత్

**దేశంలో ఈ 2 పరివారాల మధ్య యుద్ధం**

**మోదీ రాజ్యాంగాన్నిమార్చేందుకు ప్రయత్నిస్తున్నారు**

**రాహుల్‌గాంధీ రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుతున్నారు**

**మనం రాహుల్‌తో కలిసి నడవాలి**

**ఇండోర్ సంవిధాన్ బచావో ర్యాలీలో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్: 'దేశంలో రెండు పరివారాల మధ్య యుద్ధం జరుగుతోంది. ఒకటి గాంధీ పరివారం.. మరోటి గాడ్సే పరివారం. గాంధీ పరివార్ వైపు నుంచి రాహుల్‌గాంధీ పోరాడుతున్నారు. గాడ్సే పరివారం నుంచి మోదీ ఉన్నారు. మనమంతా గాంధీ పరివారంగా రాహుల్‌గాంధీకి మద్దతుగా నిలవాలి. రాహుల్ నేతృత్వంలో దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాజ్యాంగాన్ని పరిరక్షించాలి..' అని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఏఐసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇది ఎన్నికల ర్యాలీ కాదని, ఓ యుద్ధమని అభివర్ణించారు. 'రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడే వారికి, రాజ్యాంగాన్ని మార్చాలనుకునే వారికి మధ్య ఈ యుద్ధం జరుగుతోంది. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచీ మోదీ రాజ్యాంగాన్ని మార్చే పనిలో ఉన్నారు. గజనీ మహ్మద్ నాడు భారత్‌ను దోచుకునేందుకు యత్నించినట్టు నేడు రాజ్యాంగాన్ని మార్చేందుకు మోదీ యత్నిస్తున్నారు. అయితే ఆయన ప్రయత్నాలు ఫలించడం లేదు. మోదీ యత్నాలు ముందే గుర్తించిన రాహుల్‌గాంధీ రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుతున్నారు. నాడు బ్రిటిషర్ల నుంచి దేశాన్ని మహాత్మాగాంధీ రక్షించినట్టు నేడు బ్రిటిష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు ఆయన నిలబడ్డారు. ఈ యుద్ధంలో అందరూ రాహుల్‌గాంధీతో

(మిగతా 2వ పేజీలో)

## డొనాల్డ్ ట్రంప్‌కు ప్రధాని మోదీ ఫోన్ కాల్



'నా ప్రియమైన మిత్రుడు డొనాల్డ్ ట్రంప్‌తో మాట్లాడడం నాకు చాలా ఆనందంగా ఉంది. రెండోసారి అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టినందుకు అభినందనలు తెలిపా. మేము పరస్పర ప్రయోజనకరమైన, విశ్వసనీయ భాగస్వామ్యానికి కట్టుబడి ఉన్నాము. మన ప్రజల సంక్షేమం కోసం, ప్రపంచ శాంతి, శ్రేయస్సు భద్రత కోసం కలిసి పని చేస్తాము' అని పేర్కొన్నారు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా బాధ్యతలు చేపట్టిన మరుక్షణం అమెరికన్లకు పెద్ద పీఠ వేస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా హెచ్1 బీ వీసా, అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతూ పలు ఆర్డర్‌లు జారీ చేశారు. అమెరికాలో అక్రమంగా వలస వెళ్లే దేశాలలో భారత్ సైతం ఉంది. ఇటీవలి కాలంలో పదివేల మంది భారతీయులు కెనడా, మెక్సికన్ సరిహద్దులు గుండా అమెరికాలో ప్రవేశించారు. వారిపై అమెరికా చర్యలకు ఉపక్రమించింది. ఇదే అంశంపై అమెరికా అధ్యక్షునిగా ట్రంప్ ప్రమాణ స్వీకారానికి భారత్ తరుపున హాజరైన భారత విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ సైతం

(మిగతా 2వ పేజీలో)

## సూర్యాపేటలో పరువు హత్య!

పెళ్లైన ఐదు నెలలకే యువకుడి దారుణ హత్య

కులాంతర ప్రేమ వివాహమే కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్న పోలీసులు

సోదరుడిపై మృతుడి భార్య ఆరోపణలు

నలుగురిపై కేసు నమోదు చేసిన పోలీసులు





## బరాబర్ ఇవ్వం.. గద్దర్‌కు పద్మ అవార్డుపై

# బండి సంజయ్ వ్యాఖ్యలు

హైదరాబాద్ : పద్మ పురస్కారాలపై వివాదం నెలకొన్న వేళ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతీ ఒక్కరికీ కేంద్రం అవార్డులు ఇవ్వదని, అర్హులకే మాత్రమే ఇస్తుందని అన్నారు. ఈ క్రమంలో గద్దర్‌కు అవార్డు రాకపోవడంపై ఆయన తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పద్మ అవార్డుల విషయంలో తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపణలకు దిగారు. ఈ ఆరోపణలకు బండి సంజయ్ కౌంటర్‌గా స్పందించారు. "పద్మ అవార్డులు స్థాయి ఉన్న వారికి ఇస్తాం. గద్దర్‌కు ఎలా ఇస్తాం? ఆయన భావజాలం ఏంటి?. బీజేపీ కార్యకర్తలను, పోలీసులను చంపిన వారికి అవార్డులు ఎలా ఇస్తాం?. మా కార్యకర్తలను చంపిన వ్యక్తులపై ఆయన పాటలు పాడారు. మరి అలాంటి వ్యక్తికి పద్మ అవార్డు ఎలా ఇస్తాం?. బరాబర్ ఇవ్వం".. అని అన్నారాయన. పద్మ అవార్డుల జాబితాలో అర్హులకే అవార్డు లు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం మంచి పేర్లు పంపితే కేంద్రం పరిశీలిస్తుంది. ఏ పేరు పడితే ఆ పేరు పంపితే ఇవ్వరు అని బండి సంజయ్ పేర్కొన్నారు.

### మాకు భేషజాలు లేవు

తెలంగాణ ప్రభుత్వానికి అభివృద్ధి మీద చిత్తశుద్ధి లేదు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తుంది. తెలంగాణకు కేంద్రం గత పదకొండేళ్లలో 12 లక్షల కోట్ల రూపాయలు కేటాయించింది. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేర్లను మార్చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో)

# కాప్రా సర్కిల్లో రాజ్యమేలుతున్న చీకటి- పరేషాన్‌లో ప్రజలు

## చీకట్లో కాలనీలు..రోడ్డెక్కిన సీసీఎస్
## గల్లీ గల్లీలో వీధి కుక్కల సైర విహారం
## చర్యలు చేపట్టాలని డి సీ కు వినతి







కాప్రా,వార్త మిర్రర్,జనవరి 27:కాప్రా సర్కిల్లో చిమ్మ చీకటి రాజ్యమేలుతోంది.ప్రజల పరేషాన్ పట్టించుకునే నాధుడే లేడు.గల్లీ గల్లీలో వీధి కుక్కలు సైర విహారం చేస్తున్నాయి. పిల్లలు,పెద్దలు గల్లీలో భయం భయంతో బాట సాగిస్తున్నారు.ఎటువైపు నుంచి ఏ ప్రమాదం పొంచి ఉందో తెలియని అయోమయం.ఆయారామ్ గయారాం గా అధికారుల పనితీరు.కాలనీలా సంక్షేమ సంఘం ప్రతినిధుల మొర అరణ్య రోదనయ్యింది.ఓపిక నశించిన ప్రజలు రోడ్డు ఎక్కారు.ఆందోళన చేశారు.సమస్యల పరిష్కారానికి గళం మెత్తారు.గడిచిన ఆరు,ఏడు నెలలుగా కాప్రా సర్కిల్ పరిధిలో కాలనీల్లో చీకట్లు అలుముకున్నాయి.తక్షణమే పరిష్కారం చూపాలని సీసీఎస్ (చర్లపల్లి కాలనీల సమాఖ్య) సోమవారం ఆందోళన చేసింది. కాప్రా సర్కిల్ కార్యాలయం ఎదుట వీధి దీపాల నిర్వహణ మారిందని కరాబైన రోడ్ల స్థానంలో మరమ్మత చర్యలు చేపట్టాలని,వీధి కుక్కల నియంత్రణపై చర్యలు చేపట్టాలని,నాణ్యమైన మంచినీటి సరఫరా తదితర సమస్యలు పరిష్కారం జరగాలని కోరుతూ పెద్దపెట్టున్న నినాదాలు చేసి నిరసన తెలిపింది.ఈ సందర్భంగా చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి మాట్లాడుతూ కొన్ని నెలల కాలంగా కాలనీలు బస్తీలలో వీధి దీపాలు సరిగా వెలగకపోవడంతో పోకిరీలు,అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారడంతో పాటు నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు.మైకులు పెట్టీ అంతా బాగుందని గొప్పలు చెప్పుకునే బల్దియా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆయన కోరారు.రోజువారీగా ఇంటింటి చెత్త సేకరణపై నియంత్రణ లేదని పద్మా రెడ్డి అవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సిసిఎస్ ఉపాధ్యక్షులు కొండూరి మురళి పంతులు,సుడుగు మహేందర్ రెడ్డి, యావపురం రవి, గంప కృష్ణ,శ్రీనివాస్ నాయక్,బివి నరసింహారెడ్డి, తిరుమల్ రెడ్డి,చిత్తుల కిషోర్,మన్నె నరేష్, రాళ్ల బండి శ్రీనివాస్,వీరబ్రహ్మం,హరి కిషోర్,కాటేపల్లి శివారెడ్డి,లక్ష్మీనారాయణ,రాజు గౌడ్,నరసింహ వంశరాజ్, కొండగళ్ల అశోక్,నారా నరసింహులు,బర్ల రామచంద్రారెడ్డి, కందుల సత్యనారాయణ,షాబాద్ దామోదర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,ప్రసాద్ మీనా,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభ కనబరిచిన లైన్ ఇన్స్పెక్టర్‌కు సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 27 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వడ్డేలింగాపూర్ సబ్ స్టేషన్ సెక్షన్ పరిధిలో విద్యుత్తు లైన్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న గన్నె మల్లారెడ్డి విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో పాటు ఇటిక్యాల, వడ్డే లింగాపూర్, వీరాపూర్, తాట్లవాయి సబ్ స్టేషన్ లలోని ఖాళీ స్థలాల్లో తనే స్వయంగా మొక్కలు కొనుగోలు చేసి నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు నాంది పలకడంతో పాటు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. కాగా ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏ.ఈ రాజేశం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఎప్పటికీ గుర్తింపు ఉంటుందన్నారు. లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, లైన్మెన్లు లక్ష్మణ్, రమణచారి, అసిస్టెంట్ లైన్మెన్లు సంపత్, వినోద్, శ్రీనివాస్, తాత్కాలిక కార్మికులు తిరుపతి, రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో పరువు హత్య!



సూర్యాపేట టౌన్: సూర్యాపేటకు చెందిన యువకుడిని గుర్తుతెలియ ని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. మృతదేహాన్ని జనగామ రహదారి నుంచి పిల్లలమర్రికి వెళ్లే మూసీ కెనాల్ కట్టపై పడేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, కులాంతర ప్రేమ వివాహమే హత్యకు కారణం కావొచ్చనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మామిళ్లగడ్డకు చెందిన వడ్లకొండ కృష్ణ (30) అలియాస్ మాల బంటి, సూర్యాపేట మండలం పిల్లలమర్రికి చెందిన నవీన్ స్నేహితులు. తరచూ నవీన్ ఇంటికి వస్తూండే కృష్ణ.. అతని సోదరి భార్గవిని ప్రేమించాడు. ఆమె విషయం తన తల్లిదండ్రులకు చెప్పింది. కులాలు వేరు కావడంతో వారు ఒప్పుకోలేదు. వేరే వ్యక్తితో పెళ్లి చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. దీంతో కృష్ణ, భార్గవి గత ఏడాది ఆగస్టులో నకిరేకల్‌లో ప్రేమ వివాహం చేసుకున్నారు. కృష్ణ సూర్యాపేటలోనే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ భార్గవితో కలిసి ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం 5 గంటల సమయంలో బైరు మహేశ్ అనే మిత్రుడి నుంచి అతనికి ఫోన్ కాల్ వచ్చింది. దీంతో ఇప్పుడే వస్తానంటూ బయటకు వెళ్లిన కృష్ణ అదే రాత్రి హత్యకు గురయ్యాడు. భార్గవి మహేశ్‌కు రాత్రి 11 గంటలకు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. సోమవారం ఉదయం కెనాల్ కట్టపై మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి మెడకు ఉరి వేసి చంపినట్లుగా గుర్తులు, ఒంటిపై గాయాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కృష్ణకు ఉరేసి హత్య చేసిన దుండగులు, మృతదేహాన్ని ద్విచక్ర వాహనంపై తీసుకొచ్చి పడేసి ఉంటారని భావిస్తున్నారు. కులాంతర వివాహం(%అత్‌వతీ ఝర్వ ఝతీతీఋస్త్రవ%) చేసుకున్నందుకు కక్ష పెంచుకున్న సోదరుడు నవీన్ ఈ హత్య చేసినట్లు భార్గవి ఆరోపిస్తోంది. దీంతో పోలీసులు కూడా ఇదే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. కృష్ణ తండ్రి డేవిడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. భార్గవి తండ్రి సైదులు, సోదరులు వంశీ, నవీన్, కృష్ణ స్నేహితుడు బైరు మహేశ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్య కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నలుగురు పరారీలో ఉండగా రెండు బృందాలు గాలింపు చేపట్టాయి. కృష్ణపై గతంలో రెండు హత్యాయత్నం కేసులు ఉండగా, బైరు మహేశ్‌పై రౌడీషీటర్ కేసు ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో పాత కక్షలా అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్లు సూర్యాపేట డీఎస్పీ రవి చెప్పారు. కృష్ణ కుటుంబ సభ్యులకు కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేటలో మాలమహానాడు, దళిత సంఘాల నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## సంక్షేమ సంఘం భవనం అదనపు అంతస్తు నిర్మాణానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి
## ఎంపీ ఈటల కి వినతి పత్రం సమర్పించిన శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం నాయకులు


ఎల్బీనగర్, జనవరి 27: వనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం భవనంపై అదనంగా అంతస్తు ఏర్పాటుకు నిధులు కేటాయించాలని శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా సోమవారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ నివాసానికి వెళ్లి ఆయనకు వినతి పత్రం సమర్పించారు. ఎంపీ ఈటెల రాజేందర్ వెంటనే నిధులు కేటాయించి కాలనీ సంక్షేమ సంఘం అభివృద్ధితో పాటు సీనియర్ సిటిజన్స్ సమస్యల పరిష్కారానికి సైతం తన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు వారు చెప్పారు. ఎంపీకి వినతి పత్రం సమర్పించిన వారిలో శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పి. గోపాల్ రెడ్డి, పి. ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి పి. ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ టి. చిన్నా యాదవ్, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగం కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. శ్రీరాములు నేత తదితరులు పాల్గొన్నారు.

# దావోస్ పెట్టుబడులూ 6 గ్యారంటీల్లాగే..: కేటీఆర్



హైదరాబాద్: ఆరు గ్యారంటీల తరహాలోనే దావోస్ పెట్టుబడుల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం అవాస్తవాలు ప్రచారం చేస్తోందని ప్రజలు నమ్ముతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు విమర్శించారు. స్థానికసంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసమే ఆరు గ్యారంటీల పేరిట హంగామా చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో 12 వేలకుపైగా గ్రామ పంచాయతీలు ఉంటే కేవలం 600 గ్రామాల్లో పథకాల అమలు పేరిట స్థానికసంస్థల్లో ఓట్ల కోసం కొత్త మోసానికి సీఎం రేవంత్ తెరలేపారని దుయ్యబట్టారు. గతేడాది దావోస్ నుంచి వచ్చిన రూ. 40 వేల కోట్ల పెట్టుబడుల్లో ఇప్పటివరకు ఏదీ వాస్తవరూపం దాల్చలేదని.. ఒకవేళ ఆ పెట్టుబడులు కార్యరూపం దాలిస్తే తామే సీఎం రేవంత్‌కు సన్మానం చేస్తామని ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో సోమవారం జరిగిన బీఆర్ఎస్ విద్యార్థి విభాగం డైరీ, కేలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. 'వంద రోజుల్లో హామీల అమలు పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 13 నెలల్లోనే పూర్తిగా విఫలమైంది. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం విక్రమార్క సహా కేబినెట్ మంత్రులు, నేతలు అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్నారు. బాండ్ పేపర్లు, అఫిడవిట్లతో గోబెల్స్ సిగ్గుపడేలా ప్రచారం చేసిన సీఎం.. రేషన్‌కార్డులు ఇవ్వడాన్ని కూడా చారిత్రక కార్యక్రమం అనే భావదారిద్ర్యంలో ఉన్నారు. బీఆర్ఎస్ పాలనలో 6.47 లక్షల రేషన్ కార్డులను ఇచ్చాం'అని కేటీఆర్ తెలిపారు. డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన దొంగ హామీలు, వైఫల్యాలను ఎండగట్టాలని విద్యార్థులు, యువతకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ యువతకు వివిధ హామీలిచ్చి 400 రోజులు గడిచిన సందర్భంగా ఈ నెల 31న రాష్ట్రవ్యాప్తంగా గాంధీ విగ్రహాలకు నివాళులు అర్పించాలని సూచించారు. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, మహమూద్ అలీ, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, గ్యాదరి కిషోర్, పార్టీ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్, వాసుదేవరెడ్డి, చిరుమల్ల రాకేశ్, బాలరాగజు యాదవ్, ఆంజనేయ గౌడ్, రాజారాం యాదవ్, శుభప్రద్ పటేల్, తుంగ బాలు పాల్గొన్నారు.

## బరాబర్ ఇవ్వం.. గద్దర్‌కు పద్మ అవార్డుపై
# బండి సంజయ్ వ్యాఖ్యలు



సంక్షేమ పథకాలు ఆపేది లేదు. రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు పథకాలు అందేలా కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుంది.. ప్రయత్నం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం పథకాలకు పేర్లను మార్చి అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం చూస్తోంది.

### అర్హులకే పద్మ అవార్డులు వచ్చాయి: బండి సంజయ్

కాంగ్రెస్ ప్రభుత్వ కుటిల రాజకీయాల కారణంగా పేదలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉంది. బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది.. రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుంది. పేదలకు ఇడ్లు ఇవ్వాలని ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు.. కేవలం పేరు కోసమే పాకులాడుతోంది. మండలానికి ఒక గ్రామానికి మాత్రమే పథకాలను అమలు చేయడం ఎంటి ?. మండలంలో మిగతా గ్రామాల పరిస్థితి ఎంటి ?. ప్రభుత్వం దగ్గర పైసలు లేవు.. ఉన్న పైసలు ఢిల్లీ లో కప్పం కట్టడానికే సరిపోతోంది. తెలంగాణలో 14 శాతం కమీషన్ల ప్రభుత్వం నడుస్తోంది. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలు నడుస్తున్నాయి. మాకు బేషజాలు లేవు.. కి కేంద్రం, రాష్ట్రం కలిస్తేనే అభివృద్ధి. రాష్ట్ర ప్రభుత్వానికి పాకిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి నిధులు వస్తున్నాయా ?. పేరు కోసం పాకులాడి గతంలో కేసీఆర్ ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదు. 2 లక్షల 40 వేల ఇళ్లను కేంద్రం తెలంగాణకు కేటాయిస్తే.. పేరు కోసం లబ్ధిదారులకు ఇవ్వలేదు. తెలంగాణ సెంటిమెంట్ తో లాభపడింది ఎవరనేది ప్రజలకు తెలుసు అని బండి సంజయ్ అన్నారు.

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కౌంటర్

బండి సంజయ్ వాఖ్యలు ఈ మధ్య విడ్డూరంగా ఉన్నాయి. పథకాలకు ఇంధిరమ్మ పేరు పెడితే తప్పేంటి?. బండి వ్యాఖ్యలు గద్దర్‌ను అవమానించేలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన వ్యక్తిని పద్మ అవార్డులకు ప్రతిపాదిస్తే తప్పా?. నక్సలైట్ భావాజాలం అయితే అవార్డులు ఇవ్వరా?. నక్సలైట్‌లకు ఎంపీ ,ఎమ్మెల్యే టిక్కెట్ లు ఇవ్వొచ్చు కాని అవార్డులకు పనికి రారా?. లెఫ్ట్ భావజాలం ఉన్న ఈటల బీజేపీ రాష్ట్ర అధ్యక్ష్య పదవి రేసులో ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. అంటే.. ఈటల ఆ పదవికి అనర్హుడా?. దీనికి బండి సంజయ్ చెప్పాలి. గతంలో ప్రగతి భవన్ ముందు గద్దర్‌ను నిలబెట్టి కేసీఆర్ అవమానిస్తే.. ఇప్పుడు పద్మా అవార్డు ల విషయంలో బండి సంజయ్ అవమానిస్తున్నారు అని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు.

# అధైర్య పడొద్దు అండగా నేనుంటా రాధాకృష్ణ ట్రస్ట్

## అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను ఆదుకుంటాం
## కడ్తాల్ మాజీ జెడ్పిటిసి.. దశరథ్ నాయక్







కల్వకుర్తి కడ్తాల్ జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:-కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన గురిగళ్ళ శేఖర్ గత కొన్ని రోజులుగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ శేఖర్ ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ"5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.తదుపరి కడ్తాల్ గ్రామానికి చెందిన వరికుప్పల కృష్ణయ్య కుమార్తె దీపిక గత కొన్ని రోజులుగా మానసిక స్థితి బాగాలేక అనేక ఇబ్బందులకు గురవుతున్న కృష్ణయ్యను పరామర్శించి,వారి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ "5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా,కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ రూ "10,000 ఆర్థిక సాయం అందించారు. అలాగే గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ "5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అధైర్య పడవద్దు అండగా నేనుంటానని వారికి భరోసా బాధ్యత కుటుంబాలకు భవిష్యత్తులో అన్ని విధాలుగా అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహారెడ్డి హరిచంద్ నాయక్ రైతు సమితి అధ్యక్షులు నరసింహ మాజీ డైరెక్టర్ లాయక్ ఆలీ నాయకులు రామచంద్రయ్య వెంకటేష్ పాండు మహేష్ అంజి శ్రీకాంత్ రాజు కర్ణాకర్ సత్యం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తినిచ్చిన సంస్థాన్ నేలలో పుట్టి క్రీడలలో నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచిన ఎండి అలీమ్ అసద్

## 59 ఏళ్లలో జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో ఆడుతున్న అలీమ్‌ని సంస్థాన్ యువత ఆదర్శంగా తీసుకోవాలి.!







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 1982–83 సంవత్సరంలో నాటి బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులు బాలస్వామి, త్రినాథ్, జోసెఫ్ ,సీనియర్లతో బాల్ బ్యాట్మెంటన్ క్రీడలో మెలుకువలు నేర్చుకొని, మిత్రులు కర్నే ప్రభాకర్,కొప్పు సత్యనారాయణ, సత్తిపండు, బచ్చన గోని గాలయ్య, పాశం కృష్ణ యాదవ్, గంగరాజు, పబ్బు గంగాధర్, మిత్రులతో కలిసి, గ్రామంలోని యువతకి బాల్ బ్యాట్మెంటన్ క్రీడను ప్రోత్సహిస్తూ క్రీడలు నిర్వహించి, ఎన్నో క్రీడలకు శ్రీకారం చుట్టి నాటి నుంచి నేటి వరకు 59 సంవత్సరాల వయసులో కూడా బాల్ బ్యాట్మెంటన్ ఆట కొనసాగిస్తూ అనేక బహుమతులను రన్నర్ గా విన్నర్ గా గెలుచుకుంటూ, యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న, నారాయణపూర్ ముద్దుబిడ్డ మహమ్మద్ అలీమ్ అసద్ (ఎం. ఏ అలీమ్ భాయ్). 1996 సంవత్సరంలో ఉద్యోగరీత్యా నల్లగొండ పట్టణ కేంద్రంలో స్థిరపడి బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులను ఏర్పరచుకొని, క్రీడను కొనసాగిస్తూ పట్టణ స్థాయి నుంచి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో ఎన్నో పథకాలు సాధించిన ఘనత మహమ్మద్ అలీమ్ అసద్ ది. 59 సంవత్సరాల వయసులో జిల్లాస్థాయి బాల్ బ్యాట్మెంటన్ క్రీడలో హైదరాబాద్, వరంగల్, మెహబూబ్ నగర్, అదిలాబాద్, ఖమ్మం, జిల్లాలలో బాల్ బ్యాట్మెంటన్ క్రీడల్లో పాల్గొని, రన్నర్ గా విన్నర్ గా ఎన్నో పథకాలు, ఎన్నో ప్రశంస పత్రాలు అందుకుంటున్న మన మహమ్మద్ అలీమ్ అసద్ ను నేటి యువత మన గ్రామ యువత స్ఫూర్తిగా తీసుకుని, చెడు వ్యసనాలను వదిలి, మత్తు కు దూరంగా, మన కన్న నేల గర్వించేలా..! తల్లితండ్రులు గర్వపడేలా..! గ్రామ యువత క్రీడల్లో రాణించాలి అని కోరుకుంటూ..! – వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్



## విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### ::: బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీ రాందేవ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 28 : విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డికి బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్, ఎడ్ల మహాలింగం లు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు రావాల్సిన 7500 కోట్ల బకాయిలను విడుదల చేయాలని, ఇప్పుడు ఇస్తున్న స్కాలర్షిప్ 5000 నుండి 20 వేలకు పెంచాలని కోరారు.చదువుకునే ప్రతి విద్యార్థికి ప్రభుత్వమే పూర్తి ఫీజు భరించాలని,విద్యాశాఖ మంత్రిని నియమించి రానున్న 2025 బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలన్నారు. ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన హామీలు అమలు చేసి విద్యార్థులకు ఇస్తానన్న ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలన్నారు.యువతలకు స్కూటీలు, సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలు 3500 రూపాయలు పెంచడంతోపాటు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్కాలర్షిప్ అందకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంటర్ విద్యార్థులకు ఇస్తున్న రియంబర్స్మెంట్ 1700 నుండి 10000 పెంచాలని,రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు నిరుద్యోగలకు 3000ల నిరుద్యోగభృతి ఇవ్వాలన్నారు. విద్యార్థుల సమస్యలపై ఐఏఎస్ కమిటిని ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని ఆర్డీవో కు అందజేసిన వినతిపత్రం ద్వారా తెలిపారు.ఈ సమావేశంలో ఎడ్ల మహాలింగం, అశోక్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న లక్ష డబ్బులు వేల గొంతుల మహాసభను విజయవంతం చేయాలి

## ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 27 : ఎస్సీ వర్గీకరణ కోసం లక్ష డబ్బులు, వేల కళాకారుల గొంతులతో ఫిబ్రవరి 07 హైదరాబాదులో నిర్వహించే పోరాటానికి కదలి రావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి 9:00 గంటలకు 100 డప్పులతో ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆటపాటలతో బస్టాండ్ నుండి వలిగొండ రోడ్డు వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ తీయడం జరిగింది. తనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి కళాకారుల సంఘం నాయకులు మీసాల గణేష్, కాటేపాక శేఖర్,ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు శ్రవణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ దేవేందర్, బోయ మల్లేష్,బోదుల నర్సింహా, కొరగోని లింగస్వామి,కట్టెల లింగస్వామి, తూర్పుంటి రవి, బోయ రాము, బర్రె సుధాకర్ ,సుక్క అర్జున్, బోదుల లింగస్వామి, గౌతమ్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్ర ప్రజలు కేసీఆర్‌ను మెచ్చుకుంటున్నారని సంచలన వాక్యాలు చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### రైతు భరోసా ఇవ్వలేదు.. రైతు రుణమాఫీ జరగలేదు.

### అందుకే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిడుతున్నారని ఒప్పుకున్న కాంగ్రెస్ నేత.!

### రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు కనుకనే హామీలు ఆలస్యం అవుతున్నాయి అన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.!



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 6 గ్యారంటీలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేక అమలు చేయలేకపోయామని అన్నా రు, రైతు భరోసా, రైతు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని స్వయంగా ఒప్పుకున్నారు మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, రైతు రుణమాఫీ చేస్తలేరు, రైతు భరోసా అందకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నానా బూతులు తిడుతున్నారు ప్రజలు అని అన్నారు, ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు కేసీఆర్ ను మెచ్చుకుంటున్నారని సంచల వ్యాఖ్యలు చేశారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఈ వాక్యాలకు కారణం మరి ఏదైనా కారణం ఉందా. !? కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు సంవత్సరం కాలం గడిచిన తనకు మంత్రి పదవి ఇంకా అందకపోవడంతో తన విమర్శలకు పదును పెట్టాడా.! అనేది పలువురు రాజకీయ విశ్లేషకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు, ఇదే కొనసాగితే కాంగ్రెస్ ప్రభుత్వం పై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శన అస్త్రాలు ఉపయోగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి తీవ్ర నష్టం జరుగుతుందని అంటున్నారు తెలంగాణ రాష్ట్ర రాజకీయ విశ్లేషకులు

# రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేసిన మాజీ చైర్మన్ వెన్‌రెడ్డిరాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 27 : మాజీ చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ గా చౌటుప్పల్ మున్సిపాలిటీ నీ రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో కృషి చేసిన చైర్మన్ వెన్ రెడ్డి రాజు సేవలను ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ 20వ వార్డు మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్ కొనియాడారు. సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బంగారుగడ్డ రాయల్ యూత్ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు నీ ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్ ఘనంగా సన్మానించారు.తమ వార్డులో అభివృద్ధి పనులకు మాజీ చైర్మన్ గా వెన్ రెడ్డి రాజు చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని ప్రతి వార్డులో అభివృద్ధి కోసం మున్సిపల్ చైర్మన్ గా వెన్ రెడ్డి రాజు చేసిన కృషిని ప్రతి వార్డులో ప్రజలు మరువలేనిదని ఈ సందర్భంగా అన్నారు. అలాంటి అత్యున్నతమైన ప్రజాప్రతినిధి ని ఘనంగా సన్మానించడం నాకు చాలా సంతోషాన్ని, ఆనందాన్ని కలిగించిందని అన్నారు. మునుముందు వెన్ రెడ్డి రాజు తన రాజకీయ భవిష్యత్తులో ఉన్నత పదవులను ఆశించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ యూత్ గౌరవాధ్యక్షులు ఎండి అబ్దుల్లా, అధ్యక్షులు యూనిస్ చోటా బాయ్, ఇబ్రహీం, గోరె బాయ్, షాదిఖాన అధ్యక్షుడు కరీం, కామ్రుద్దీన్, ఎండి ఇస్మాయిల్,దస్తగిరి, లతీఫ్, శీను, స్వామి, జానీ, జమీల్ తదితరులు పాల్గొన్నారు.



# బోటు ప్రమాద నిర్లక్ష్యానికి బాధ్యులెవరు?

### చిలువేరు అజయ్ ఆచూకీ ఎక్కడ ?

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం వెనుక ఆంతర్యమేమిటి?

### దాసు సురేశ్ - బీసీ రాజ్యాధికార సమితి





హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్) : హైదరాబాద్ ట్యాంక్ బండ్ లో యువకుడు మిస్సింగ్ కలకలం రేపుతోందని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ తెలిపారు . భారతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజా వద్ద జనవరి 26వ తేదీ ఆదివారం రోజు నిర్వహించిన భారతమాత మహాహారతి వేడుకల్లో జరిగిన అపశృతిలో బీసీ బిడ్డ చిలువేరు అజయ్ ఆచూకీ ఇప్పటివరకూ లభించకపోవడంపై బీసీ రాజ్యాధికార సమితి జాతీయ అధ్యక్షులు దాసు సురేష్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. హుస్సేన్ సాగర్ బోటు ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటివరకు బాధిత కుటుంబ సభ్యులను ఏ రాజకీయ పార్టీ నాయకుడు కూడా పరామర్శించకపోవడం ఆవేదన కలిగిస్తోంది అన్నారు. బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న అజయ్ ఆచూకీ కనిపించకపోవడంతో ఆయన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారని, వెంటనే వారికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. బోటు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు ఆసుపత్రిలో ఉన్నారు కానీ,అజయ్ ఆచూకీ మాత్రం ఇప్పటివరకు తెలియకపోవడం ఆందోళన కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అజయ్ కు ఈత రాదని హుస్సేన్ సాగర్ లో మునిగిపోయి ఉంటాడని భావిస్తున్నారు. పోలీసులు ఈ ఘటనపై ఎందుకు నాన్చివేత ధోరణి ప్రదర్శిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. భారతమాత మహాహారతి కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి వంటి లీడర్లు బోటు ప్రమాదంపై ఇప్పటి వరకూ స్పందించకపోవడం బాధాకరమన్నారు. 24 గంటల్లోలోపు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా బీసీలందరూ ఆందోళనలను తీవ్రతరం చేస్తామని దాసు సురేష్ హెచ్చరించారు.



## ఉత్తమ తహసిల్దార్, ఎఐఆర్‌ఓగా అవార్డు పొందిన హరిబాబును సన్మానించిన జర్నలిస్టులు, ఆర్టీఐ వికాస సమితి

మిర్యాలగూడ నవభూమి జనవరి 27:- గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా విశిష్ట సేవలు అందిస్తున్న మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబు ఉత్తమ తహసిల్దార్, ఉత్తమ సహాయ ఎన్నికల ఓటు నమోదు అధికారిగా అవార్డు, ప్రశంస పత్రం నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నుంచి అందుకున్న సందర్భంగా సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జర్నలిస్టులు ఖాజా హమీదుద్దీన్, ఎండి.అస్లాం, రంగా శ్రీనివాస్, కె.నాజీముద్దీన్, ప్రభ వెంకన్న, మందా సైదులు శాలువాతో సత్కరించారు. మిఠాయి పంపిణీ చేసారు. అదేవిధంగా సమాచార హక్కు వికాస సమితి మిర్యాలగూడ మండల అధ్యక్షులు ఎండీ కలీమ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. విధి నిర్వహణలో ప్రభుత్వ నిబంధనల పాటిస్తూ నిక్కచ్చి గా వ్యవహరించడంతో పాటు పౌర సేవలు అందించడం పట్ల వారు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండీ సల్మాన్ పాల్గొన్నారు.



## ఉప్పల లింగస్వామి సరిలేరు నీకెవ్వరు!

### కుల మతాలకతీతంగా గ్రామ ప్రజలపై మీ సేవలు అద్భుతం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన సయ్యద్ యాకూబ్ గత కొన్ని రోజుల క్రితం ఆటో ప్రమాదానికి గురై కాలు విరగడంతో మంచానికే పరిమితమైన, మైనార్టీ సోదరుడి కుటుంబానికి పెద్దదిక్కుగా ఉంటూ, అకస్మాత్తుగా జరిగిన ప్రమాదానికి లోనే తన కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితిలో, దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి మానవతా దృక్పథంతో, అండగా నిలవాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉప్పల లింగస్వామి, సయ్యద్ యాకూబ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, 5000/వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, అనంతరం ఉప్పల లింగస్వామి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు, ఆపద వస్తే నాకున్న దాంట్లో కొంత నా సహాయం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు, ఆపద లోఉన్న కుటుంబాలకు అండగా ఉండాలని, మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ద్వారా నేర్చుకున్నానని తెలిపారు, గ్రామంలో ఏ నిరుపేదకు ఆపద వచ్చినా నేను అండగా ఉంటానని హామీ ఇస్తున్నానని తెలిపారు ఉప్పల లింగస్వామి

# తాటికోల్ మాజీ సర్పంచ్‌కు గౌరవ డాక్టరేట్ పట్టా

**జూలూరు ధనలక్ష్మి గౌడ్ కు బ్రాంప్టన్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయ డాక్టరేట్**

**బెంగళూరు పట్టణంలో డాక్టరేట్ పట్టాను అందుకున్న ధనలక్ష్మి గౌడ్**

**ధనలక్ష్మి చేసిన సేవలను గుర్తించి**
**డాక్టర్ పట్టా అందించిన బ్రాంప్టన్ విశ్వవిద్యాలయం**

**డాక్టరేట్ పట్టా తో మరింత బాధ్యత పెరిగింది**

**మాజీ సర్పంచ్,సర్పంచుల ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు**
**ఈ ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యురాలు జూలూరు ధనలక్ష్మి గౌడ్**








దేవరకొండ జనవరి 27 వార్త మిర్రర్ : నేటి ప్రస్తుత సమాజంలో చాలామంది మనసులో పురుషాదిక్యత ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ఒక మహిళ తనను తాను నిరూపించుకోవడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో తన విలువలను చాటుకోవడానికి నిరంతరం కష్టపడాల్సి వస్తుంది స్త్రీ పురుషుల మధ్య సమానత్వ చర్చలు ఎప్పటికప్పుడు ప్రస్తావనకు వస్తున్న ఆధునిక యుగంలో ఆ సమానత్వం కూడా సాధ్యం కాదన్న సమయంలో మారుమూల ప్రాంతం నుండి దేశ రాజధాని ఢిల్లీలో ప్రపంచవ్యాప్తంగా విద్యలో విజయాలను లెక్కించిన కెనడా దేశం నుండి డాక్టరేట్ పట్టా పొందిన తాటి కోల్ గ్రామ మాజీ సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్. దేవరకొండ మండలం తాటి కోల్ గ్రామానికి చెందిన తాటికోల్ గ్రామ మాజీ సర్పంచ్ సర్పంచుల ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఈ ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యురాలు జూలూరు ధనలక్ష్మి గౌడ్ శనివారం నాడు కర్ణాటక రాష్ట్రంలో ని బెంగుళూరు పట్టణంలో జూలూరు ధనలక్ష్మి గౌడ్ చేసిన సేవలను గుర్తించి కెనడా దేశానికి చెందిన బ్రాంప్టన్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం వారు జూలూరు ధనలక్ష్మి గౌడ్ కు విశ్వవిద్యాలయ ఇన్చార్జి ప్రతినిధులు రిటైర్డ్ ఐ ఆర్ ఎస్ అధికారి శివప్ప సురేష్ గుప్తా చేతులు మీదుగా బ్రాంప్టన్ విశ్వవిద్యాలయ డాక్టరేట్ పట్టాను జూలూరు ధనలక్ష్మి గౌడ్ అందుకున్నారు. సందర్భంగా జులూరు ధనలక్ష్మి గౌడ్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ పట్టాను అందించిన కెనడా దేశానికి చెందిన బ్రాంప్టన్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం వారికి, కమిటీ సభ్యులకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

### ప్రపంచానికి తామేమో చాటి చెప్పటానికి మహిళ శక్తి ఎంతో అవసరం

సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చ గలిగే నిరంతర జీవనాధార అవకాశాలను వారే స్వయంగా నిర్మించుకోగలిగే శక్తి ఏంటో ప్రపంచానికి తెలియజేస్తారని ఆమె అన్నారు. ప్రస్తుత ఆధునిక ప్రపంచ రంగంలో మహిళలు రాణిస్తూ మహిళ సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారని మానవ వనరుల సంపూర్ణ వినియోగంలో మహిళలు కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహిళలకు రంగం ఏదైనా ఉన్నత శిఖరాలను చేరుకుని ప్రపంచానికి తామేమో చాటి చెప్పటానికి మహిళ శక్తి ఎంతో అవసరమని తాము ఇంటికి పరిమితం కాదంటూ పురుషులకు దీటుగా తాము కూడా విజయాలను సాధిస్తామని ఆమె తెలిపారు. సభ్య సమాజ చైతన్యాన్ని సామాజిక బాధ్యతలను సవాలు చేస్తూ సాగిపోతున్న స్త్రీలపై దారుణ అఘాయిత్యాలకు అంతులేకుండా పోతుందని వీటిని నియంత్రించేందుకు ప్రభుత్వాలు కఠిన చట్టాలను తీసుకువచ్చిన అవి నిర్వీర్యం అయిపోతున్నాయని దానికి అనుగుణంగా మహిళలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అవరోధాలను అధిగమిస్తూ అడుగు ముందు చేయాలని ఆమె కోరారు..కాలానుగుణంగా మారుతున్న పరిస్థితులు ధోరణుల నేపథ్యంలో గతంతో పోలిస్తే మహిళల ప్రాధాన్యత భారతదేశంలో ఎంతో మెరుగుపడిందని, వివిధ రంగాలలో మహిళలు ప్రాతినిధ్యం పెరిగిందని, మరింత మెరుగుపడే విధంగా మహిళలు రాణించాలని ఆమె తెలిపారు.

### గ్రామస్థాయి నుండి డాక్టరేట్ పట్టా స్థాయికి

సాధారణ మహిళ ఈ పోటీ ప్రపంచంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ మహిళలు అన్ని రంగాల్లో వెనుకబడ్డ రన్న నానుడికి నిదర్శనమే ఈ గౌరవ డాక్టర్ పట్టా అని ఆమె అన్నారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో భావితరాల భవిష్యత్తు విద్యార్థులే కాబట్టి గ్రామంలో విద్యార్థుల అవసరం దృశ్య ఉద్యోగుల కల నెరవేర్చే దిశగా తన వంతు సాయంగా తాటి కోల్ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేశామని వాటి ఫలితమే గ్రామంలో ఎంతోమంది పరోక్షంగా ప్రత్యక్షంగా ఆయా ఉద్యోగాలలో స్థిరపడ్డారని ఆమె అన్నారు. అంతేకాకుండా మహిళగా ప్రత్యక్షంగా రాజకీయాల వైపు ఉన్నప్పటికీ తనకు అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నానని ఆ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్రలో వారితో పాటు యాత్ర మొత్తంలో పాల్గొన్నానని ఇలాంటి అవకాశాన్ని ఎప్పటికప్పుడు సద్వినియోగం చేసుకుంటూ వాటిని నెరవేర్చే దిశగా ముందుకెళ్లాలని ఆమె తెలిపారు. ముఖ్యంగా కరోనా సమయంలో నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు వారికి ఆర్థికంగా సహాయం చేయడం వారిని అవసరమైన ఆరోగ్యపరమైన కార్యక్రమాలు కూడా చేశానని ఆమె తెలిపారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పట్ల ముందుకెళ్తున్నానని రాబోవు రోజులలో ఈ గౌరవ డాక్టరేట్ పట్టా మరింత బాధ్యతను పెంచిందని రానున్న రోజుల్లో రాజకీయాలతో పాటు సామాజిక స్పృహ కలిగిన కార్యక్రమాలను చేపడతానని ఆమె తెలియజేశారు.

# దేవరకొండ మున్సిపాలిటీ చైర్మన్, కౌన్సిలర్ల సేవలు అభినందనీయం

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**





దేవరకొండ జనవరి 27 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు సభ్యులు, కో అప్షన్ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు సభ్యులు, కో అప్షన్ సభ్యులకు సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ వార్డు సభ్యులు పట్టణ అభివృద్ధికి చేసిన కృషిని హృదయపూర్వకంగా అభినందించి,పట్టణ అభివృద్ధిలో వారి పాత్ర ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. బాధ్యతల నుంచి విరమించినా, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అందరూ అందుబాటులో ఉండాలని, సమాజానికి తాము చేసిన సేవలు సదా గుర్తుండిపోతాయని తెలిపారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే చేయడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహా,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ ఎంపిపి జాను యాదవ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్లు,మున్సిపల్ కమిషనర్ సుదర్శన్, ఏఈ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న లక్ష డబ్బులు వేల గొంతుల మహాసభను విజయవంతం చేయాలి

**ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి**







వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 27 : ఎస్సీ వర్గీకరణ కోసం లక్ష డబ్బులు, వేల కళాకారుల గొం తులతో ఫిబ్రవరి 07 హైదరాబాదులో నిర్వహించే పోరా టానికి కదలి రావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఆది వారం రాత్రి 9:00 గంటలకు 100 డప్పులతో ర్యాలీ ఘన ంగా నిర్వహించడం జరిగింది. ఆటపాటలతో బస్టాండ్ నుండి వలిగొండ రోడ్డు వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ తీయడం జరిగింది. తనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. మహా జన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి కళాకారుల సంఘం నాయకులు మీ సాల గణేష్, కాటేపాక శేఖర్,ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, ఎమ్మా ర్పీఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు శ్రవణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ దేవేందర్, బోయ మల్లేష్,బోదుల నర్సింహా, కొరగోని లింగస్వామి,కట్టెల లింగస్వామి, తూర్పుంటి రవి, బోయ రాము, బర్రె సుధాకర్ ,సుక్క అర్జున్, బోదుల లింగస్వామి, గౌతమ్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## చదువుల తల్లీకి ఆర్థికసహాయం అందించిన ఎగమాటి

వార్తా మిర్రర్ మోత్కూరు జనవరి 27 : మోత్కూర్ మండలం దాచారం గ్రామానికి చెందిన కామిడ్ల ప్రమీల వెంకటయ్య (late) ల కూతురు స్వాతి పై చదువుల కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా ఇంటి పెద్ద దిక్కు స్వాతి తండ్రి గతంలో చనిపోవడంతో తల్లీ ప్రమీల కూలి పని చేస్తూ కూతురు చదువుకై ఇబ్బందులు పడుతుండాగా మోత్కూర్ మండలం కాలంవారిభావి సదర్శపురం కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఎగమాటి రామ్ రెడ్డి సహృదయంతో స్వాతి (MBA) పై చదువులకై 30,000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసారు అదే విధంగా మును ముందు కూడా సహకరిస్తానని హామీ ఇచ్చారు.



## దేవరకొండ ప్రాంతీయ వైద్యశాల సూపర్ డెంట్ గా డాక్టర్ రవి ప్రకాష్

దేవరకొండ జనవరి 27 వార్త మిర్రర్ : దేవరకొండ ప్రాంతీయ వైద్యశాల నూతన సూపర్డెంట్ గా డాక్టర్ రవి ప్రకాష్ సోమవారం నియమితులయ్యారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఆయన నియమితులైనట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.మత్తు డాక్టర్ గా కొనసాగుతున్న ఆయన ఆసుపత్రి వైద్యుల సమన్వయంతో ఆసుపత్రి అభివృద్ధి పేద ప్రజలకు వైద్య సేవలను అందించేందుకు సమన్వయంతో పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.





## మిర్యాలగూడలో ఫిబ్రవరి 5న ఏకలవ్య విగ్రహం ప్రతిష్ట

**ఆల్ ఇండియా వైహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు అంజయ్య**

మిర్యాలగూడ నవభూమి జనవరి 27:– నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని నార్కెట్ పల్లి అద్దంకి జాతీయ రహదారి వై జంక్షన్ వద్ద ఏకలవ్య విగ్రహం నిర్మించుట కొరకు సోమవారం స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ మాలంపాటి, మిర్యాలగూడ పట్టణ మున్సిపల్ కమిషనర్, ప్రముఖ రాజకీయ వేత్తలు, సామాజిక వేత్తలతో పాటుగా సబ్బండ కులాలకు చెందిన కుల పెద్దలకు ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి తరపు నుండి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య ఆధ్వర్యంలో సంఘంలోని వివిధ సభ్యులతో కలిసి ఆహ్వాన, వినతి పత్రం సమర్పించారు. ఈ విగ్రహ ప్రతిష్ట భూమి పూజను ఫిబ్రవరి 5న, ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపి ప్రారంభోత్సవానికి హాజరు కావాలని ఆల్ ఇండియా ఎరుకల పోరాట సమితి నుండి ఆహ్వానించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షులు వజ్రగిరి అంజయ్య, పోల వెంకన్న, వజ్రగిరి వెంకన్న, కందేల సుందరం, వజ్రగిరి చిన్న వెంకన్, పోల శ్రీనివాస్, పోల శ్రీకాంత్, కందేల వెంకన్న, పొల చిన్న రాకేష్, కందేల పెద్ద సుంకయ్య, వజ్రగిరి విజయ్, జగన్నాథం సుంకయ్య,వజ్రగిరి చిన్న శ్రీను పాల్గొన్నారు.



## దేవరకొండ పట్టణ నూతన యాదవ సంఘం అధ్యక్షుడిగా నల్లగాసు విజయ్



దేవరకొండ జనవరి 27 వార్త మిర్రర్ : అఖిలభారత యాదవ సంఘం దేవరకొండ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన నల్లగాసు విజయ్ నియామకం చేస్తున్నట్లు జిల్లా యాదవ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మధ్యలమ్మ దేవాలయంలో యాదవ సంఘం సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా నాయకులకు కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. యాదవుల ఐక్యత యాదవుల సమస్యలపై పోరాడుతూనే మద్దెలమ్మ దేవాలయం నిర్మాణం తోపాటు యాదవ సంఘం భవన నిర్మాణాన్ని చేపట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని వార్డుల వారీగా అధ్యక్షులు నియామకం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్ ,నేతల వెంకటేష్ యాదవ్, కొండ్ర శ్రీశైలం మల్లేశ్వరి యాదవ్, మల్లయ్య, నోముల యాదయ్య, నేతల నరసింహ యాదవ్, నేతాల వెంకటేష్ యాదవ్ డిష్, బచ్చనబోయిన యాదయ్య యాదవ్ ,నేతల శ్రీనివాస్ భాగ్యలక్ష్మి యాదవ్, నేతాల యాదయ్య యాదవ్, బత్తుల లింగం యాదవ్ ,ఇచ్చి రాములు యాదవ్, గెలమూని రాములు యాదవ్, మండల నరేష్, నక్క వెంకటేష్ ఎల్ఐసి, గెలమోని యాదయ్య యాదవ్, పురోహితులు గంప శశి కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను చూస్తే గజ్జున వణ్కుతుంది కాంగ్రెస్ సర్కారు

**యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)**

ఉద్యమాల ఖిల్లా ఉమ్మడి నల్గొండ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో యేడాది కాంగ్రెస్ పార్టీ పాలనలో రైతన్నలను మోసగించిన తీరును కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో, పార్టీ మేనిఫెస్టోలో రైతాంగం కోసం చేస్తామన్న హామీలను అమలు పరచనందుకు రెండు పంటలకు రైతులకు రావలసిన రైతుభరోసా పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టినందుకు,ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీని పూర్తి స్థాయిలో వర్తింపు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ఎండగట్టేందుకు నల్లగొండ జిల్లా క్లాక్ టవర్ సెంటర్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన కేటిఆర్ రైతు మహాధర్నా ఈనెల 21 న ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి నిరకరించడంలో,బీఆర్ఎస్ పార్టీ హై కోర్డు ని ఆశ్రయించిన విషయం తెలిసిందే తదుపరి విచరణ అనంతరం ఈ నెల 28 న నిబంధనలతో కూడిన అనుమతి ఇవ్వడంతో నల్లగొండ లో కేటిఆర్ రైతు మహాధర్నాకు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు రైతులందరూ సిద్ధంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఎకరానికి ఏడాదికి రూ.15000 ఇస్తామని రైతులను నమ్మించారు.గతంలో కేసీఆర్ రైతుబంధు పేరుతో ఎకరానికి సంవత్సరానికి రూ.10,000 ఇచ్చిండు మేము వచ్చాక రైతుకు పెట్టుబడి సాయాన్ని రూ. 15000 ఇస్తామని చెప్పి నేడు అధికారంలోకి వచ్చినంక రూ. 12000 ఇస్తామని కుదించి చెబుతున్నారు..అది కూడా కొర్రీలు పెట్టి రైతు భరోసా కటింగ్ చేస్తున్నారు. రుణమాఫీ కటింగ్, సాగునీళ్లు కటింగ్, కరెంటు కటింగ్, మద్దతు ధర కటింగ్, ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు నేడు ప్రభుత్వంలోకి వచ్చాక అవలంబిస్తున్న తీరును ప్రభుత్వ పెద్దల నియ్యతికే వదిలేస్తున్నారు రైతులు. అదేవిధంగా రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని జరిగిందని కాంగ్రెస్ పార్టీ నేతలు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ పెద్దలు ఎవరు సవాల్ ను స్వీకరించకపోగా కనీసం స్పందించకపోవడంతో తేటతెల్లమైంది రైతులకు రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం చెయ్య లేదని. మరొక రైతు పథకం క్వింటాల్ కు రూ.500 బోనస్ హామీ ఇచ్చారు.చివరకు అధికారంలోకి వచ్చాక మాట మార్చి సన్నలకు మాత్రమే రూ. 500 బోనస్ అని తెలపడంతో అన్నదాతలు నిరాశ చేందారు. అదేవిధంగా కౌలు రైతులకు కూడా ఎకరాకు రూ. 15000 ఆర్థిక సాయం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. ఇప్పటివరకు ఎంతమంది కౌలు రైతులను గుర్తించిందో తెలియదు ఆ విధమైన చర్చే గ్రామాల్లో జరుగుతలేదు అసలు కౌలు రైతులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందానే విశ్వాసం కూడా కౌలు రైతుల్లో లేకుండా పోయింది. కౌలు రైతుకు సంబంధించిన విధివిధానాలు ఆ విధమైనటువంటి ప్రయత్నాలు ఎవి కూడా సాగకపోవడంతో పూర్తిగా రైతు వ్యతిరేక ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్నటువంటి తీరు ఏదైతే ఉందో దానికి నిరసన పూర్తిస్థాయిలో రైతాంగం ఉద్యమించేందుకు సిద్ధంగా, సంసిద్ధులై ఉన్నారు. రైతులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి విస్మరించిన, కోతల విధించిన, కటింగ్ లు పెట్టిన కాంగ్రెస్ పార్టీపై రైతన్నలు కన్నెర్ర చేయక తప్పదు. అబద్ధపు హామీలు ఇచ్చి, ఇష్టం వచ్చినట్టు నోటికి వచ్చినట్టు ఎన్నికల్లో గెలవడం కోసం రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చాక నిలువునా రైతులను ముంచుతుందని గ్రామాల్లో రచ్చబండ కాడ రైతులు చర్చలు సాగిస్తున్నారు. గత పదెళ్ల బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనలో రైతుల ఆత్మహత్యల వార్తలు ప్రధాన దినపత్రికలో రెండుసార్లు తిరగేసిన దొరికేవి కావు, కానీ నేడు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో రోజు ఒకటి, రెండు చూడాల్సి వస్తుంది, అప్పుల బాధతో, పంట దిగుబడి రాక, పెట్టుబడులు భారమై, అప్పులతో బోరుబావి తవ్విన నీళ్లు పడక, రుణమాఫీ కాక బ్యాంకర్ల వేధింపులకు అన్నదాతల ఆత్మహత్యలని రోజు ప్రధాన శీర్షికలో చూడాల్సి వస్తుంది.ఈ పాపం ఎవరిది ? ఆలోచన చేయ్యాలె తెలంగాణ రైతాంగమంతా. గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో వ్యవసాయం పండగల సాగితే... నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయం దండగల మారింది. ఎన్నికలప్పుడు వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12,000 వేలు, ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్నోళ్లందరూ అర్హులు అన్నారు. నేడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అనే నామకరణం చేసి గత సంవత్సరంలో కనీసం 20 రోజులైనా ఉపాధి హామీలో పనికి పోవాలనే నిబంధన పెట్టి సగానికి పైగా అర్హులను కటింగ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలలో కోతలు విధిస్తూ, కటింగ్ పెడుతుంది. రైతులకు చేస్తామన్న రుణమాఫీ రెండు లక్షలు వెంటనే పూర్తి స్థాయిలో అమలు చేయాలి. రైతు భరోసా ఎకరానికి రూ.15000 రెండు పంటలకు వేయాలి, కౌలు రైతులకు ఎకరానికి రూ. 15000 ఇవ్వాలి,వ్యవసాయ కూలీలకు రూ. 12,000 వేల హామిని నెరవేర్చాలి 20 రోజుల పని దినాల నిబంధన ఎత్తివేయాలి అర్హులందరికీ అందజేసే వరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అన్నదాతలకు అండగా ఉంటుంది. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రుణమాఫీ, రైతు భరోసా ఎగ్గొట్టిన రైతు వ్యతిరేక కాంగ్రెస్ సర్కారుపై మహా ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్నారంటేనే కాంగ్రెస్ పెద్దల్లో వణుకు పుడుతుంది. కేటీఆర్ నాయకత్వంలో రైతన్నలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా ఉద్యమాల ఖిల్లా నల్లగొండ జిల్లా నడిబొడ్డున జరిగే రైతు మహాధర్నకు ఈ నెల 21 న జరగాల్సిన మహా ధర్నాకు పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా రైతులు తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారన్న ముందస్తు సమాచారాన్ని గమనించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దలు నల్లగొండ కేటిఆర్ రైతు ధర్నాకు అనుమతి నిరాకరణకు ఇతరితర కారణాలు ఏవైనా చెప్పినప్పటికీ కూడా ప్రధానమైనది రాజకీయ కోణమే అనేది అందరికీ తెలిసిందే. బిఆర్ఎస్ పార్టీ రైతుల కొరకు నిర్వహిస్తున్న రైతు మహాధర్నాకు అనుమతి ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ హై కోర్టును ఆశ్రహించడంతో ఈ నెల 28 న నిబంధనతో నిర్వహించుకొవాలని న్యాయస్థానం అనుమతినివ్వడంతో కేటిఆర్ మహధర్నా గురించి గ్రామాలల్లో రైతులు చర్చించుకుంటున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలే వందశాతం రైతుమహధర్నా విజయవంతం చేసినట్టేనని ముచ్చటిస్తున్నారు.అధే విధాంగ రచ్చబండల కాడ, ముఖ్య కూడళ్ల వద్ద, సామాజిక స్పృహ కల్గినవారు, రాజకీయ అవగాహన కలిగిన పెద్దమనుషులు,రైతులు, గ్రామస్తులు,ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన రైతులే మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని కెసిఆర్ హె కావాలని కోరుకుంటున్నారు అంటే మీరే అర్థం చేసుకోవచ్చు పదేళ్ల కేసీఆర్ పరిపాలన ఎంత ఆదర్శంగా నిలిచిందో. ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల్లో రుణమాఫీ కాలేదని,గ్యాస్ డబ్బులు పడలేదని, ఉచిత కరెంటు వస్తలేదని,రేషన్ కార్డుల అర్హుల జాబితాలో పేరు లేదని, నిరుపేదలమైన మాకు ఇల్లు రాలేదని గ్రామసభల్లో అధికారులను గ్రామస్తులు నిలదీస్తున్నరంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎంతమేరకు కోతలు విధించి,కటింగ్ లు చేశారో మనం దిన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు.తెలంగాణలో రైతు ఆత్మహత్యలకు దారితీస్తోన్న వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై అధ్యయనానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటుచేసింది. కమిటీ పూర్తిస్థాయి నివేదిక తర్వాత రైతుల మేలుకొరకు ఉద్యమం మరింత ఉధృతం అయ్యే అవకాశం ఉంది. కేటీఆర్ నాయకత్వంలోనే రైతాంగం అడుగులో అడుగై నడిచే సందర్భముంది.కాంగ్రెస్ పోవాలి బిఆర్ఎస్ రావాలె.



**ఇట్లు గుండమల్ల సతీష్ కుమార్, 94931 55522**

# ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పుల వెయ్యి గొంతులుప్రదర్శనను విజయవంతం చేద్దాం

**మహేశ్వరంకి నేడు మందకృష్ణ మాదిగ రాక**

**కాడిగల్ల ప్రవీణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు**

**బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ శంకర్ పల్లి మండల అధ్యక్షులు**

శంకర్ పల్లి జనవరి 27 (వార్త మిర్రర్):శంకర్ పల్లి మండల పరిధిలోని జన్వాడ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా డప్పులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమంలో భాగస్వాములై పెద్ద ఎత్తున హైదరాబాద్ తరలిరావాలని కోరారు. ఈ సమావేశం నూతన కమిటి ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులు గా సాయి కుమార్, ఉపాధ్యక్షుడు గా టి.ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి గా ఆర్ విజయ్, అధికార ప్రతినిధి తిరుపతి, ప్రచార కార్యదర్శి ఈశ్వర్, ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు లక్ష్మయ్య, నర్సింలు, రామచందర్, తదితరులు పాల్గొన్నారు



# ఆర్టీసీలో సమ్మె నోటీసు

**ఆర్టీసీ ఈడీకి ఇచ్చిన కొన్ని కార్మిక సంఘాల నేతలు**

**ఫిబ్రవరి 9వ తేదీలోగా డిమాండ్లు పరిష్కరించాలి**

**సమ్మెకు దూరంగా మరికొన్ని కార్మిక సంఘాలు**



హైదరాబాద్: దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల విషయంలో ఆర్టీసీ యాజమాన్యం, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపిస్తూ ఆర్టీసీలోని కొన్ని సంఘాలు, మరికొన్ని సంఘాల్లోని చీలిక వర్గాలు సోమవారం సాయంత్రం సమ్మె నోటీసు జారీ చేశాయి. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సెలవులో ఉండటంతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్‌ను కలిసి నోటీసు, డిమాండ్ల జాబితాను అందజేశాయి. ఆర్టీసీ యాజమాన్యం స్పందించని పక్షంలో ఫిబ్రవరి 9 నుంచి లేదా, ఆ తర్వాత ప్రకటించే తేదీ నుంచి సమ్మెకు దిగుతామని ప్రకటించాయి. ఎంప్లాయీస్ యూనియన్, టీఎంయూ థామస్‌రెడ్డి వర్గం, ఎన్ఎంయూ మౌలానా వర్గం, బీకేయూ, బీడబ్ల్యూయూ, కార్మిక పరిషత్‌లు సమ్మె నోటీసు జారీ చేశాయి.

**21 డిమాండ్లతో..**

పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ, బకాయిల చెల్లింపు, ఖాళీల భర్తీ జరగక ఉన్న సిబ్బందిపై అదనపు భారం, ఆర్టీసీలో అద్దె బస్సులు పెరిగి పోస్టుల సంఖ్య తగ్గిపోతుండటం, అద్దె ప్రాతిపదికన తీసుకునే ఎలక్ట్రిక్ బస్సుల నిర్వాహకులకు డిపోలు అప్పగించే యోచన, ఆర్టీసీ సొంతానికి వాడుకున్న సహకార పరపతి సంఘం, పీఎఫ్ ట్రస్టు నిధులను తిరిగి చెల్లించకపోవటం... ఇలా మొత్తం 21 డిమాండ్లను సంఘాలు ఆర్టీసీ అధికారుల ముందుంచాయి.

**కార్మికుల్లో అయోమయం..**

సమ్మె విషయంలో ఆర్టీసీలోని సంఘాలు ఐక్యంగా లేకపోవటం ఇప్పుడు కార్మికుల్లో అయోమయానికి కారణమైంది.

- గతంలో ప్రధాన సంఘాలుగా ఉన్న ఎంప్లాయీస్ యూనియన్ నుంచి ముఖ్యనేత రాజిరెడ్డి వైదొలిగి కాంగ్రెస్‌కు అనుబంధంగా ఉన్న ఎస్‌డబ్ల్యూయూలో ఉన్నారు. ఇప్పుడు ఆ సంఘం సమ్మెకు దూరంగా ఉంది.
- మరో ప్రధాన సంఘం టీఎంయూలో అశ్వత్థామరెడ్డి, తిరుపతి వర్గం సమ్మెకు దూరంగా ఉంది.
- ఎన్ఎంయూలో నరేందర్ వర్గం సమ్మెను వ్యతిరేకిస్తోంది. మిగతా సంఘాలు కూడా సమ్మెకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాయి.
- ఇప్పుడు సమ్మెకు దూరంగా ఉన్న ఎస్‌డబ్ల్యూయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్‌లు ఈనెల 24, 25 తేదీల్లో డిపోల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాయి.
- ప్రస్తుతం సమ్మెకు దూరంగా ఉన్న సంఘాల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్యులను కలుస్తూ డిమాండ్ల పరిష్కారానికి వినతిపత్రాలు సమర్పిస్తున్నారు. ఇలా రెండు వర్గాలుగా విడిపోయిన సంఘాలు, వాటి చీలిక వర్గాల నేతలు పరస్పరం విమర్శలు, ఆరోపణలతో కార్మికుల్లో కూడా చీలిక ఏర్పడుతోంది.

**వచ్చే నెల 9 తర్వాత ఎప్పుడైనా సమ్మె మొదలు**

'చాలాకాలంగా ఉన్న సమస్యల విషయంలో యాజమాన్యం తీరుతో విసిగిపోయి సమ్మె నోటీసు ఇచ్చాం. వచ్చే నెల 9 తర్వాత ఎప్పుడైనా సమ్మె ప్రారంభిస్తాం. ఇప్పటికే సగం డిపోల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించాం. మిగతా డిపోల్లో సమావేశాలు ఏర్పాటు చేస్తాం'అని ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకన్న తెలిపారు.

## రైతు మహా ధర్నాను విజయవంతం చేద్దాం: నీళ్ల లింగస్వామి గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగట్టేందుకు, నేడు నల్లగొండ పట్టణ కేంద్రంలో రైతుల పక్షాన బిఆర్ఎస్ "రైతు మహాధర్న"లో పాల్గొనేందుకు భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేష్ భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ , మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పాల్గొంటున్నారని తెలిపారు




## ప్రతి పౌరుడు తన హక్కులతోపాటు కర్తవ్యాలను పాటించడం లో బాధ్యత తీసుకోవాలి

**::: ఐసిఎఫ్ఎఐ లా కాలేజ్ ప్రొఫెసర్ డీన్ వై ప్రతాప్ రెడ్డి**

శంకర్ పల్లి: జనవరి :27:(వార్త మిర్రర్) రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలంలోని, ఐసిఎఫ్ఎఐ లా స్కూల్, ఐఎఫ్ హెచ్ఈ హైదరాబాద్‌లోని లీగల్ ఎయిడ్ సొసైటీ 2025, జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రొద్దుటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వీధి నాటకాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం లో రాజ్యాంగంలో పేర్కొన్న పౌరుల ప్రాథమిక కర్తవ్యాలను హైలైట్ చేస్తూ, ప్రజలలో అవగాహన కల్పించి, బాధ్యతాయుతమైన పౌరులుగా మారడానికి రూపొందించబడింది. ఐ సి ఎఫ్ ఏ ఐ లా స్కూల్ డీన్ ప్రొఫెసర్ వై. ప్రతాప్ రెడ్డి రాజ్యాంగం ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు కర్తవ్యాలను పాటించడంలో బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. లీగల్ ఎయిడ్ సభ్యులు ఆర్టికల్ 51ఎ కింద ఉన్న పదకొండు ప్రాథమిక కర్తవ్యాలను వివరించే చక్కని పోస్టర్లను ప్రదర్శించారు. వీధి నాటకం విద్య, పర్యావరణ కాలుష్యం, మరియు మూఢనమ్మకాల వంటి ప్రధాన సమస్యలపై చైతన్యాన్ని కలిగించింది.కార్యక్రమం చివరిలో, గ్రామస్తులు మరియు విద్యార్థులు ఈ కర్తవ్యాలను తమ జీవితాల్లో పాటించేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో లా స్కూల్ ప్రొఫెసర్లు, ఇక్ఫై లా విద్యార్థులు పాల్గొన్నారు.






## ఎన్‌సీసీ బాలికల సీనియర్ కంటెంజెంట్ కమాండర్ గా 'కిరత్ ఉల్ ఐన్'

**గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా బహుమతి**

**పేరేడ్ గ్రౌండ్ ఉత్సవాల్లో అకట్టుకున్న ఎన్ సీసీ బాలికల ర్యాలీ**

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ జనవరి 27: గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఎన్ సీసీ తెలంగాణ రాష్ట్ర బాలికల క్యాడెట్స్ కవాతు బహుమతి గెలుచుకుంది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణ దేవ్ వర్మ చేతుల మీదుగా , రాష్ట్ర ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల సమక్షంలో బాలికల సీనియర్ కంటెంజెంట్ కమాండర్ కిరత్ ఉల్ ఐన్ (TG22SWA118246) బహుమతి తీసుకుంది. నాచారంలో ని సెంయిట్ పయస్ డిగ్రి, పీజీ కళాశాలలో కిరత్ ఉల్ ఐన్ డ్రిగ్రి బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. తండ్రి అబ్దుల్ నజీర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తల్లి షబానా బేగం షేషాపహాడ్ నార్త్ లాలాగూడకు నివాసి, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కంటింజెంట్ కమాండర్ కిరత్-ఉల్-ఐన్ నేతృత్వంలోని బాలికల ర్యాలీకి బహుమతి లభించడం పట్ల కళాశాలతో పాటు విద్యార్థినీ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భోజన ప్లేట్స్ పంపిణీ

శంకర్‌పల్లి , జనవరి: 27:(వార్త మిర్రర్) : శాబాద్ మండల పరిధిలోని మన్ మర్రి గ్రామానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు శ్రీధర్ రెడ్డి, ఎంపీపీఎస్ మన్మరి పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం చేయడానికి ప్లేట్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ బడుల్లో చదువుకునే విద్యార్థులు కొందరు మధ్యాహ్న భోజనం చేయడానికి ప్లేట్స్ లేక ఇబ్బంది పడుతున్నారనే విషయం తెలుసుకొని, ఏ ఒక్క విద్యార్థి కూడా మధ్యాహ్నం భోజనం చేయకుండా ఉండకూడదనే ఉద్దేశంతో, అందరూ ఒకే తరహా ప్లేట్లలో భోజనం చేయాలని సంకల్పించి పాఠశాలలోని విద్యార్థులందరికీ ప్లేట్స్ వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ విద్యార్థులకు ప్లేట్స్ అందజేసి, విద్యార్థుల అభివృద్ధి పాఠశాల ముకోభ్రుద్ధికి కృషిచేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# నైపుణ్య శిక్షణ..యువత భవితకు రక్షణ

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్-సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



కల్వకుర్తి జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంత విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకై స్కిల్ సెంటర్ కి సంబంధించి కల్వకుర్తి విద్యావేత్తలు,లెక్చరర్స్ బృందంతో రౌండ్ టేబుల్ సమావేశంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ అతి త్వరలో కల్వకుర్తి పట్టణ కేంద్రంలో స్కిల్ సెంటర్ ఏర్పాటుకు మారుమూల గ్రామీణ ప్రాంత ప్రతిభ గల యువతకు టాస్క్ ద్వారా నైపుణ్య శిక్షణ మరియు ఉపాధి కల్పనే లక్ష్యంగా స్కిల్ సెంటర్ ఏర్పాటు అదే విధంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ సెన్సస్(నైపుణ్య ఘణన) కార్యక్రమం దీని ద్వారా గ్రామాలలో ఉన్న యువతీ యువకులకు పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి శిక్షణ తరగతులు గ్రామీణప్రాంత మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ తరగతులు,గ్రామాల్లో ఉన్న నిరక్షరాస్య యువత కోసం కూడా ఉపాధి అవకాశాల కల్పన వచ్చే15 సంవత్సరాలలో కల్వకుర్తి యువత భవిష్యత్ మార్చే లక్ష్యంగా ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యావేత్తలు,లెక్చరర్స్ మాట్లాడుతూ కల్వకుర్తిలో స్కిల్ సెంటర్ ఏర్పాటు నియోజకవర్గ మారు మూల ప్రాంత ప్రతిభ గల యువత భవిష్యత్ ఒక వరం, అందుకు కృషి చేస్తూ విద్యావేత్తలు సలహాలు సూచనలు తీసుకుంటూ స్కిల్ సెంటర్ మరియు ఏర్పాటుకు కృషి చేస్తున్న టాస్క్-సి .ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ మన ప్రాంత యువత భవిష్యత్ మార్చే ఇలాంటి సమావేశాలు ఇంకా జరగాలని విద్యావేత్తలతో రౌండ్ టేబుల్ సమావేశం అనే ఒక మంచి ఆలోచనతో ముందుకు వెళ్తున్న రాఘవేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టాస్క్ టీం సభ్యులతో పాటు కల్వకుర్తి విద్యావేత్తలు%డ% లెక్చరర్స్ మరియు పాత్రికేయ మిత్రులు,స్థానిక యువకులు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

కల్వకుర్తి జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలం లోని తొటపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మూడు కుటుంబాలను పరామర్శించి వారి పిల్లల చదువుకు పూర్తి బాధ్యతను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చదివిస్తానని చెప్పడంతో పాటు మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. అదే విధంగా ఎల్లికట్ట గ్రామంలోని చెన్న కేశవ స్వామి దేవాలయానికి మరియు హనుమాన్ దేవాలయానికి తన ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు లభించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

సంస్థాన్ నారాయణపూర్ జనవరి 27 :( వార్త మిర్రర్ ) : నారాయణపూర్ మండల కేంద్రంలో గత మూడు దశాబ్దాలుగా నిర్విరామంగా మాదిగ, మాదిగ ఉపకులాల అభ్యున్నతి కోసం సామాజిక న్యాయం కోరుతూ అలుపెరుగని పోరాటం చేస్తున్న మాన్యశ్రీ మందకృష్ణ మాదిగపద్మశ్రీ అవార్డు లభించడం ఆయనకు దక్కిన అరుదైన గౌరవం అని అలాగే ఇటీవలే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పై తీర్పు ఇచ్చిన తర్వాత మాలలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడం కోసం ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదు నగరంలో లక్ష డప్పులు వెయ్యి గొంతులు అనే మహత్తరమైన కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పొట్ట వెంకటేష్ మందకృష్ణ మాదిగ పద్మశ్రీ లభించడం కూడా గొప్ప విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల చంద్రకాంత్, వలిగొండ యాదయ్య, సుక్క భాస్కర్, రేవనపల్లి బుగ్గ రాములు, రేవనపల్లి కిషోర్, చెరుకుపల్లి భాస్కర్, రేవనపల్లి గోపాల్, వలిగొండ మాధవులు, చెరుకుపల్లి శ్రీకాంత్, జనగాం సంజీవ, వడ్డేపల్లి వంశీ, చెరుకుపల్లి శివ, ఏర్పుల సైదులు, పొట్ట లింగస్వామి, రేవనపల్లి చంద్రయ్య, వలిగొండ లింగస్వామి, రేవనపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటా

### :::: కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపుర్,జనవరి 27( వార్తమిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణ పుర్ మండల కేంద్రానికి చెందిన సయ్యద్ బాబు రేష్మ దంపతుల పెద్ద కుమారుడు సయ్యద్ యాకూబ్ గత కొన్ని రోజుల క్రితం ఆటో ప్రమాదానికి గురై కాలు విరగడంతో మంచానికి పరిమితమ య్యాడు. వీరి కుటుంబం పని చేసుకుంటేనే పూట గడవని స్థితిలో ఉంది. వారి బాధతెలుసుకున్న ప్రజల మనిషి, కాంగ్రెస్ పార్టీ నా యకులు ఉప్పల లింగస్వామి. వారికి 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా అంద జేశారు. అనంతరం ఉప్పల లింగస్వామి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎల్లవేళలా ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని ఈ సందర్భంగా అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, రాత్రిపెల్లి యాదయ్య, ఎండి రహీం షరీఫ్, పిఏసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, దూసరి వెంకటేష్ గౌడ్, బోయిని నరసింహ, చెరుకుపల్లి భాస్కర్, అడ్డు, ఉప్పల నాగరాజు, గునిగంటి రాజు, మారగోని శంకర్, విడం సాయి కిషోర్, రేవనపల్లి గోపాల్, బద్దుల యాదగిరి, బొడ్డుపల్లి లోకనాథం, ఈసం బన్నీ, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి : ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ, జనవరి 26:-(వార్తమిర్రర్) : తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను మిర్యాలగూడ శాసనసభ్యులు గౌరవ శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్యాలెండర్ నందు బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర మరియు బంజారా గోత్రనామాలను ప్రచురించడం అభినందనీయం. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కొరకు ఉపాధ్యాయులు నిరంతరము విద్యార్థులకు చైతన్య పరుస్తూ, శ్రామిస్తూ విద్యార్థులు వారి లక్ష్య సాధన కోసం వారిని చైతన్యం చేయడానికి కష్టపడి పని చేయాలని, ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, టీజీ యూఎస్ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్, మిర్యాలగూడ ఎంఈఓ బాలు నాయక్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాణావత్ సైదు లు నాయక్ ఉపాధ్యక్షులు మూడ్ తిరుపతి నాయక్, టీజీ యూఎస్ నాయకులు వెంకట్రాం నా యక్, విద్యా చందర్ నాయక్, హరి నాయక్, శ్రీను నాయక్, సీతారాం నాయక్, తులసిరామ్ నాయక్, శంకర్ నాయక్, శ్రీనివాస రావు నాయక్,హేమ నాయక్, గిరి నాయక్, నాగా నాయ క్, వాలియా నాయక్, బాలు నాయక్, కిరణ్, కాపురా నాయక్, అరుణ, కుర్ర శ్రీను పాల్గొన్నారు



## ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను పరామర్శించిన తెలంగాణ పెద్దన్న రాజేష్ గౌడ్ దంపతులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 27.ఇటీవల గుండె పోటు కారణంగా చికిత్స పొంది కోలుకున్న సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్‌ను మోండా మార్కెట్ లోని ఆయన నివాసంలో పలువురు ప్రముఖులు కలుసుకొని పరామర్శించారు. మెట్టుగూడ డివిజన్ సీనియర్ నాయకులు తెలంగాణ పెద్దన్న రాజేష్ గౌడ్ దంపతులు పద్మారావుగౌడ్‌ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## చలో నల్లగొండ రైతు మహా ధర్నాను విజయవంతం చేద్దాం

### రైతు వ్యతిరేక కాంగ్రెస్ సర్కార్‌పై జంగ్ సైరన్- డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగట్టేందుకు,నేడు నల్లగొండ పట్టణ కేంద్రంలో రైతుల పక్షాన బిఆర్ఎస్ “రైతు మహాధర్న”లో పాల్గొనేందుకు భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేష్ భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ , మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పాల్గొంటున్నారని తెలిపారు

## జాబ్‌కార్డు లేని కూలీలకు కూడా ఇందిరమ్మ ఆత్మీయభరోసా కల్పించాలి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 27 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు పథకాలను ప్రారంభించింది. సంతోషంగా ఈ పథకాలను ఆహ్వానిస్తు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతిన్నాం. నూతనంగా ప్రారంభించిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా....ఈ పథకాలలో ఆత్మీయ భరోసా లబ్ధిదారులు కేవలం గ్రామీణ ఉపాధి హామీ పథకం లో ఉన్నవారినే గుర్తిస్తే మిగతా కూలీ కుటుంబాలు అన్యాయం అవుతారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ఉండదు, అక్కడ ఎలా గుర్తిస్తారు. గుంట భూమిలేని నిరుపేదలకు 12000 ఇస్తామని ఎన్నికల హామీ. గుంట భూమి లేకుండా వ్యవసాయ కూలీలుగా, పారిశ్రామిక కూలీలుగా, భవన కార్మిక ఇలా ఎన్నో రంగాల్లో నిత్యం రోజువారి కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. గుంట భూమిలేని ప్రతి ఒక్క కుటుంబానికి ఈ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో లబ్ధిదారులుగా గుర్తించాలని ఆలూరు మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంను కూలీలుగా గుర్తించడానికి వాడకుండా నైపుణ్యం ఉన్న మరియు నైపుణ్యంలేని కూలీలను అన్ని రంగాలలో గుర్తించి వర్తింప చేయాలని కోరుతున్నాం అన్నారు.



## హయత్ నగర్ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

### అధ్యక్షుడిగా చేపూరి శ్రీకాంత్ రెడ్డి ఎన్నిక

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ నగర్) : హయత్ నగర్ లోని వికేఆర్ కన్వెన్షన్ లో హయత్ నగర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు,అధ్యక్షుడిగా చేపూరి శ్రీకాంత్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శిగా వినోద్ కన్నా ,కోశాధికారిగా చంద్రశేఖర్, ప్రమాణ స్వీకారం చేశారు ఈ యొక్క కార్యక్రమంలో యూనియన్ వ్యవస్థాపకులు సత్తార్ పాష , పాక అశోక్ యాదవ్, మన్నె భీమిరెడ్డి, కందకట్ల సుధాకర్ రెడ్డి , ఉపాధ్యక్షుడు గూడూరు వెంకట్ రెడ్డి ,ఏళ్ల



వెంకట్ రెడ్డి , మధుసూదన్ రెడ్డి, లింగస్వామి వెంకటేష్ ,సైదులు ,ఎన్ లింగస్వామి యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



## మున్సిపల్ పరిధిలో ఆస్తి నల్లా పన్నులను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి

### ::: సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్

మిర్యాలగూడ, జనవరి 27:-( వార్త మిర్రర్) : మున్సిపల్ పరిధిలో ఆస్తి, నల్లా పన్నుల వసూలు ముమ్మరం చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కోరారు. సోమవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ అధికారులు సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ గృహ, దుకాణాల సముదాయం, అపార్ట్ మెంట్ల, మాల్స్ పెండింగ్ బకాయిలు లేకుండా వసూళ్లు ఈ నెల 28 నుండి ప్రారంభించాలని కోరారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ పెండింగ్ లేకుండా చూడాలని ఆయన తెలిపారు. పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే ప్రారంభించాలని ఆయన కోరారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చి దిద్దేందుకు అంకిత భావంతో పని చేయాలని ఆయన కోరారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్, డిఇఇ వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, టీపిఎస్ అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ధనుంజయ, హెల్త్ అసిస్టెంట్ జాఫర్, జెఎ శంకర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ అందజేత



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 27 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వీరాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (పూర్వ విద్యార్థులు) విజినరీ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో 7వేల రూపాయలు విలువచేసే కలర్ ప్రింటర్ ను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు కు అందజేశారు. ఈ సందర్భంగా విజినరీ యూత్ సభ్యులు మాట్లాడుతూ.... పాఠశాల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నిష్టాతులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన జరుగుతుందని, మన గ్రామ విద్యార్థులను మన పాఠశాలలో చేర్పించి చదివించాలని గ్రామస్తులను కోరారు. కాగా విజినరీ యూత్ సభ్యులను గ్రామస్తులు, పలువురు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాద శేఖర్, అత్తినేని గంగరాజం, దిండిగాల రాజేష్, ఉపాధ్యాయులు కన్నవేని మల్లారెడ్డి, హరికృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.